రాహుల్‌గాంధీ తక్షణమే క్షమాపణ చెప్పాలి



బర్కత్‌పుర చమన్ వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు

కాచిగూడ: రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదని... ఎన్నికలు సరిగా జరగలేదని అమెరికాలో రాహుల్ గాంధీ దేశ ప్రతిష్టను దెబ్బతీశారని అన్నారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బర్కత్‌పుర చమన్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్నికల్లో దేశ ప్రజలు రాహుల్‌గాంధీని తిరస్కరిస్తే ఏదో కోల్పోయినట్లు రాహుల్‌గాంధీ దేశంపై విషప్రచారం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ తక్షణమే భారతీయులకు క్షమాపణ చెప్పాలని ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, నందకిషోర్ యాదవ్, ఎక్కాల కన్నా, సి.వినోద్‌యాదవ్, శ్రీధర్, కృష్ణగౌడ్, శ్యామ్‌రాజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మోదీపై ద్వేషంతో భారత్‌పై విషం చిమ్మడమేంటి?

రాహుల్‌గాంధీపై ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ వ్యాఖ్యలు



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియ

ముషీరాబాద్: ప్రధాని నరేంద్రమోదీపై అక్కసుతో విదేశాల్లో భారతదేశంపై రాహుల్‌గాంధీ విషం చిమ్ముతున్నారని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఆరోపించారు. ప్రధాని మోదీ, బీజేపీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, మైనార్టీలకు రక్షణ లేదని రాహుల్‌గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశ సురక్షితంగా ఉందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే అభివృద్ధి చేస్తుండటంతో ప్రజాధరణ పెరుగుతూనే ఉందని అన్నారు. గురువారం ముషీరాబాద్‌లోని మున్సిపల్ కాలనీలో కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ సభ్యత్వం తీసుకోవడం అంటే దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గ పార్టీ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినారాయణ, కంచికుమార్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుషాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ముషీరాబాద్: రాంనగర్‌లోని జమిస్తాన్ పూర్‌కు చెందిన రాఘవులు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2.5లక్షల ఎల్‌వోసీ(లోన్ ఆఫ్ క్రెడిట్) లెటర్‌ను మంజూరు చేయించారు. ఈ లెటర్‌ను గురువారం అరవింద్‌కుమార్‌యాదవ్ రాఘవులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు అనిల్‌కుమార్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కేసులు ఉపసంహరించుకుందాం.. ఐక్యంగా ముందుకెళ్దాం

- ఒకరికొకరు క్షమించుకుంటూ మందుకు సాగడమే దైవ కార్యం
- హెబ్రోను సంస్థ ప్రతినిధి, దేవసేవకుడు బ్రదర్ వై.జాన్‌సుబ్బారెడ్డి పిలుపు



మాట్లాతున్న దేవసేవకుడు బ్రదర్ వై.జాన్‌సుబ్బారెడ్డి, బ్రదర్ జోసెఫ్ కురియన్

చిక్కడపల్లి: ప్రపంవ్యాప్తంగా ఉన్న హెబ్రోను సంస్థలన్నీ ఐక్యంగా ఉంటూ పరిచర్యను ముందుకు కొనసాగించాలని సంస్థ ప్రతినిధి, దేవసేవకుడు బ్రదర్ వై.జాన్ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గోల్కొండ క్రాస్‌రోడ్డులోని హెబ్రోను చర్చి ప్రాంగణంలో భవిష్యత్ కార్యచరణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెబ్రోను సంస్థ నిర్వహణ పట్ల ఉన్న విభేదాలను వీడి కలసికట్టుగా పనిచేయాలనే సంకల్పంతో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు చేస్తున్న సమన్వయ కృషికి అంతా సహకరించి కేసులను ఉపసంహరించుకోవాలని అన్నారు. హెబ్రోను సంస్థలన్నింటికీ మన ఐక్యత ఒక సందేశంగా నిలవాలని అన్నారు. ఒకరికొకరు క్షమించుకుంటూ మందుకు సాగడమే దైవ కార్యమని పేర్కొన్నారు.

◆ బ్రదర్ శ్యాంసన్, బ్రదర్ ఎఫ్‌సీఎస్ పీటర్, ప్రతిపాదించడం శుభపరిణామమన్నారు. అందర్నీ కలుపుకొని సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తారన్నారు. స్థానిక దేవ సేవకుడు బ్రదర్ జాన్ స్టివర్టు హెబ్రోను అడ్మినిస్ట్రేషన్ విభాగం బాధ్యతలు నిర్వహిస్తారని, దైవసేవకుడు బ్రదర్ జోసెఫ్ కురియన్, ఎఫ్‌సీఎస్ పీటర్ల అధ్యక్షతన అకౌంట్ విభాగం పని చేస్తుందని తెలిపారు. ఈ బాధ్యతలన్నీ తాత్కాలికంగా కొన్ని నెలల వరకే కొనసాగుతాయన్నారు. బ్రదర్ భక్తసింగ్ స్థాపించిన హెబ్రోన్ సంస్థ పునరుద్దరణ బాధ్యతలను బ్రదర్ ఎంఎఫ్ పీటర్, ఎం.రూబెన్ ఫ్రాన్సిస్సులు పర్యవేక్షిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, బ్రదర్ ఆనందరాజ్, బ్రదర్ ఏసుపాదం, ప్రేమ్‌సాగర్, శామ్యూల్, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి హేయం

• దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి • మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలి • ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



చిక్కడపల్లి: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గురువారం సాయంత్రం గాంధీనగర్‌లో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గుండా రాజకీయాలకు పాలుపడుతోందని ధ్వజమెత్తారు. ఇటీవల ఖమ్మంలో కూడా మాజీ మంత్రి హరీశ్‌రావుపై దాడి చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఇంటి పైకి వచ్చి దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తనకు ప్రాణాహాని ఉందని చెప్పారని గుర్తు చేశారు. ప్రజాపాలన, ఇందిరామ్మ రాజ్యమంటే దాడులు చేయడమా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రోద్బలంతోనే దాడి జరిగిందన్నారు. వెంటనే దాడికి పాల్పడిన వారందరినీ అరెస్ట్ చేసి శిక్షించాలన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మా సహనం, ఓర్పును చేతకాని తనంగా తీసుకోవద్దు

ముషీరాబాద్: హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై రాళ్లు, కోడి గుడ్లు, టమాటాలతో దాడి చేయడాన్ని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ముఠా జైసింహ తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన ఎమ్మెల్యే అతడి అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి కౌశిక్‌రెడ్డిని కలిశారు. అనంతరం అక్కడికి వచ్చిన ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో కలిసి నగర పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తరలివచ్చినట్లు తెలిపారు. అయితే దాడి చేసిన అరికెపూడి గాంధీ అతడి అనుచరులను వదిలిపెట్టి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తనతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పిటికే బీఆర్ఎస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటోందని ఆరోపించారు. తమ సహనం, ఓర్పును చేతకాని తనంగా తీసుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు.

బీసీ కులగణనను వెంటనే చేపట్టాలి

కాచిగూడ: తెలంగాణలో బీసీ కులగణనను వెంటనే చేపట్టాలని ఓబీసీ సెంట్రల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కాదూరి అచ్చయ్య, ప్రతినిధులు చిన్నయ్య, రచ్చశ్రీనివాస్, పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, మాటూరి అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్‌ను గురువారం వారు కలిసి బీసీల డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

నల్లకుంట: గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. అడ్మిన్ ఎస్సై శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం 8.30 గంటల సమయంలో నల్లకుంట మూన్ కేఫ్ వెనుక వైపున గల శ్రీనివాస కిరాణ జనరల్ స్టోర్స్ సమీపంలో ఫుట్‌పాత్‌పై యాచకుడు(65) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. పక్కనే ఉన్న గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు చేసుకుంటున్న ఎంవీ.శ్రీకర్ అనే వ్యక్తి ఫుట్‌పాత్‌పై పడి ఉన్న యాచకుడిని చూశాడు. పోలీసులకు సమాచారం అందిచాడు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

కాచిగూడ: ఓ డిగ్రీ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... రాంనగర్ ప్రాంతానికి చెందిన జి.జాహ్నవి (21) బర్కత్‌పురలోని తెలంగాణ యువతి మండలి శ్రీమతి ఏ.శ్యామలదేవి మహిళా డిగ్రీ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. బుధవారం ఇంటి నుంచి కళాశాలకు బయల్దేరిన జాహ్నవి తిరిగి ఇంటికి రాలేఆదు. దీంతో యువతి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సినీ నటుడు బాబుమోహన్ మానవతావాది

సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ

చిక్కడపల్లి: ప్రముఖ సినీ నటుడు బాబుమోహన్ మానవతావాది అని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ 53వ వార్షికోత్సవాన్ని త్యాగరాయ గానసభలో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుమోహన్‌కు వంశీ జాతీయ పురస్కారాన్ని సుద్దాల అశోక్‌తేజ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, ప్రముఖులు పొత్తూరి సుబ్బారావు, గజల్ శ్రీనివాస్, రామ సత్యనారాయణ, మీర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



బాబుమోహన్‌కు వంశీ జాతీయ పురస్కారం ప్రదానం చేస్తున్న సుద్దాల అశోక్ తేజ

ఫీవర్ ఆస్పత్రి గణేశ్ లడ్డూ @ రూ.12వేలు



నల్లకుంట: నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి ఆడిటోరియం హాల్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడు బుధవారం రాత్రి సాగరతీరానికి చేరాడు. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమానికి ముందు గణేశ్ లడ్డూను వేలం వేశారు. సూపరింటెండెంట్ కార్యాలయం అటెండర్ ఎం.అనిల్‌కుమార్ లడ్డూను రూ.12వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రెబ్బ రామారావు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి సీసీఎస్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించేలా అనుమతించాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు, హెచ్ఎంఎస్ కార్యదర్శి రెబ్బరామారావులు డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాలక్ష్మి పథకం అమలులోకి వస్తున్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. డిమాండ్ల పరిష్కారం కోసం సెప్టెంబర్ 19న డిమాండ్స్ డేను పాటించనున్నట్లు తెలిపారు. మూడు వేల కొత్త బస్సుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు. ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించాలని, సీసీఎస్‌కు ఆర్టీసీ చెల్లించాల్సిన వెయ్యి కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు వీరాంజనేయులు, ఐఎఫ్‌టీయూ నాయకులు ప్రదీప్‌రావు, ఎం.శ్రీనివాస్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజాసంక్షేమానికి పోరాడిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి

ఏచూరి మృతిపట్ల సంతాపం తెలిపిన చుక్కా రామయ్య

నల్లకుంట: సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి(72) ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరి చికిత్సలు పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందారు. దీంతో కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్రం విషాదం నెలకొంది. ఆయన మృతిపై విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ ఐఐటీ చుక్కా రామయ్య ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన గొప్ప రాజకీయ నేత అని కొనియాడారు. సీతారాంను ఆదర్శంగా తీసుకొని జాతి నిర్మాణం కోసం పని చేస్తే అదే ఆయనకు ఇచ్చే నివాళి అని అన్నారు.

సీతారాం మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సీతారాం ఏచూరి మృతి పట్ల బహుజన లెఫ్ట్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన మృతి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలి

అంబర్‌పేట: పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఇతరులకు మార్గదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని అంబర్‌పేట పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ పి.మధుకర్ స్వామి అన్నారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు బేగంపేట ట్రాఫిక్ శిక్షణ కేంద్రం ఏసీపీ జి.శంకర్‌రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం జరిగింది. శిక్షణ పొందే అభ్యర్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని మధుకర్ స్వామి సూచించారు. అనంతరం ఏసీపి శంకర్ రాజు ట్రాఫిక్ నిబంధనల పట్ల పవర్ ప్రెజెంటేషన్‌తో అవగాహన కల్పించారు. ప్రమాదాలు, నిర్లక్ష్యపు డ్రైవింగ్, రాంగ్‌రూట్ వంటి నిబంధనలు అతిక్రమిస్తే జరిగే పరిణామాలు కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పీటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

అంబర్‌పేట: మహిళాలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మా అన్నారు. గురువారం గోల్నాకలో సయోధ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళాలు వసంత, ధనలక్ష్మి, సయోధ్య సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

చేనేతలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

కాచిగూడ: సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకబడిన చేనేతలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నారని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బాసాబత్తిని రాజేశం, వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ కర్నాటి అంజన్ అన్నారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, వరల్డ్ వీవర్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా గురువారం కాచిగూడలోని బావసార్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయం తర్వాత దేశంలో అత్యధిక జనాభా ఆధారపడిన వృత్తి చేనేత అని అన్నారు. అలాంటి చేనేత కార్మికులను పట్టించుకోవడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. చేనేత కులాలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తి చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ చేయడానికి సరైన యంత్రాంగం లేక చేనేతలు ఎదగలేకపోతున్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద ప్రసాద్, రాజ్‌కుమార్, డా. మహేష్, లక్ష్మీనర్సయ్య, చోళ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాది దేవ గణపతి దేవా!

• మండపాల పరిసరాల్లో వెల్లువిరుస్తున్న ఆధ్యాత్మికం • సాయంత్రం పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్న భక్తులు • వైభవంగా కొనసాగుతున్న నవరాత్రి సంబురాలు





చిక్కడపల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న రవీందర్‌రెడ్డి

ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. కొనసాగుతున్నాయి. ఉదయ, సంధ్య వేళల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. జోన్ పరిధిలోని కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. గురువారం మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలు మండపాల వద్ద గణేశ్ భజన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు తమ వంతగా ప్రసాదాలను భక్తులకు పంచుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు.

– ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం



పూజాల్లో ఏడీసీపీ నర్సయ్య



నిమజ్జనానికి తరలిస్తున్న జాహ్నవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు





నిమజ్జనానికి తరలిస్తున్న జాహ్నవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు



జవహర్‌నగర్‌లోని వినాయక మండపంలో కాంగ్రెస్ నేత అరవింద్‌కుమార్



పోచమ్మ బస్తీలో... కాంగ్రెస్ నాయకులు



నారాయణగూడలో... శరత్‌శ్యామ్



అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా



కవాడిగూడలో.. కాంగ్రెస్ నేతలు



వినాయకనగర్‌లో కార్పొరేటర్ రచనశ్రీ, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్



శక్తి వినాయకుడిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత నాగేష్‌ముదిరాజ్



పటేల్‌నగర్ చౌరస్తాలో గణేశ్ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు



బాగ్ అంబర్‌పేటలో.. కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి



పూల్‌బాగ్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ



రాంనగర్‌లో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి పూజలు



అన్నదానంలో ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు









శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ పావని, ఈవో లక్ష్మారెడ్డి, లలిత, విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న భక్త బృందం సభ్యులు